జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం, 19, జూన్ 2024 | 5 పేజీలు

## స్మార్ట్ సిటీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

పారదర్శకంగా, జవాబు దారీ తనంతో పని చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని సూచించారు

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు




2లో..

## అత్యంత భక్తి శ్రద్ధల మధ్య ప్రారంభమైన

# ఉర్సు ఉత్సవం

జమ్మికుంట,జూన్18(ప్రజా జ్యోతి) : కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల పరిధిలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో వందల ఏళ్ల నుండి కుల మతాలకు అతీతంగా నిలిచి, సర్వ మతాలకు వేదిక అయిన బిజిగిరి షరీఫ్ దర్గా లో విశ్వమానవ సమానత్వం చాటిన సోదరులు సయ్యద్ అంకుశావళి, రహమతుల్లా తదితరుల సమాధులకు బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం రాత్రి ఉరుసు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

## భక్తులతో కిటకిటలాడిన బిజిగిరి షరీఫ్ దర్గా



2లో..

## ఒక్కసారిగా పెరిగిన

# ధరలు

### సామాన్యులకు తప్పని ఆర్థిక భారం




శంకరపట్నం, జూన్ 18 (ప్రజా జ్యోతి)
ముడిపదార్థాల వ్యయాలు పెరగడంతో నూడుల్స్, సబ్బులు, బాడీవాష్‌ల ధరలను కొన్ని ఎఫ్‌ఎం సి జి, కంపెనీలు పెంచేశాయి.
దీంతో సబ్బులు, బాడీ వాష్‌ల ధరలు 2-9%,
జుట్టు సంరక్షణ నూనెలు 8-11%,
ఎంపిక చేసిన ఆహారాల ధరలు 3-17% పెరగనున్నాయి.
డోవ్ సబ్బులు 2%,
విప్రో ఉత్పత్తులు 3%,
హెచ్ యు ఎల్ షాంపూ, స్కిన్ ఉత్పత్తుల ధరలు 4%,
నెస్లే కాఫీ 8-13%,
మ్యాగీ ఓట్స్ నూడుల్స్ ధరలు 17% పెరిగాయి.
ఇక డాబర్ ఇండియా 1-5%, బికాజీ 2-4% ధరలు పెంచనున్నాయి.

## డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే

# వేటే



2లో..

గోదావరిఖని , జూన్ 18 (ప్రజాజ్యోతి)
సింగరేణి లో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించిన సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు.ముఖ్యంగా కార్యాలయాల్లో ఉద్యోగులు, అధికారుల సమయ పాలనపై ప్రత్యేక దృష్టి సారించారు. గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా మస్టర్ పడుతున్నట్లు, మరి కొందరు మస్టర్ పడి బయటకు వెళ్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఆయన తీవ్రంగా స్పందించారు. అలాగే భూ గర్భ గనుల్లో పని ప్రదేశాలను సంబంధిత అధికారులు రోజూ తనిఖీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అటెండెన్స్ పడ్డాక ఆఫీసు దాటితే ఉపేక్షించేది లేదు

క్రమశిక్షణ, సమయ పాలన పాటించని ఉద్యోగులు, అధికారులపై కఠిన చర్యలు

భూ గర్భ గనుల్లో రోజూ అధికారులు పని ప్రదేశాలు తనిఖీ చేయాలి

కంపెనీ మనుగడ సాగాలంటే పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిందే

సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం

# డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే వేటే

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.సింగరేణిలో ఉద్యోగులు, అధికారులంతా కూడా ఇకపై రోజూ తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని, ఈ విషయం పై ఆయా ఏరియా జీఎంలు, విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. భోజన విరామం పూర్తయిన తర్వాత నిర్ణీత సమయంలో మళ్లీ సీట్లలో కూర్చొని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లంచ్ బ్రేక్ లో చాలా మంది మూడు గంటల పాటు విరామం తీసుకోవడం ద్వారా తమ పనులు, ఫైళ్లు పెండింగ్ లో ఉంటున్నాయని పలువురు తమ దృష్టికి తీసుకొచ్చారని, దీనిపై సెక్యూరిటీ విభాగం ద్వారా నివేదికలు తెప్పించుకున్నట్లు చెప్పారు.గతంలో సింగరేణి ఆసుపత్రులలో, డిస్పెన్సరీలలో వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు రాకపోతే మెమోలు జారీ చేసిన ఆయన ఇప్పుడు సమయ పాలనను పాటించని వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సింగరేణిలోని ప్రతి ఉద్యోగి, అధికారి కచ్చితమైన సమయపాలన పాటించాలని, డ్యూటీలో చేరిన తర్వాత బయటకు వెళ్ళటం గాని, పని చేయకుండా కూర్చోవడం గాని చేయకూడదని ,ఈ విషయంలో ఎంతటి పెద్ద వారైనా, పలుకుబడి ఉన్నవారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని,వారికి సంబంధించిన సంక్షేమం, ఇతరత్రా పనులను నిర్వర్తించే ఉద్యోగులు, అధికారులు మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందని,కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులలో కొందరు ఏదో ఒక కారణం చూపి , తాము పనిచేసే కార్యాలయాలను వదిలి వరండాల్లో తిరగడం, బయటికి వెళ్లడం, కబుర్లతో కాలక్షేపం చేస్తే సంబంధిత విభాగాధిపతులపై చర్యలు ఉంటాయని, దీనిపై నిఘా విభాగం నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటామని, సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోకి అడుగులు పెడుతోందని,కంపెనీ ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని,ఇందులో ఉద్యోగులు, అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అత్యవసరమని గుర్తు చేశారు. ప్రైవేట్ రంగంతో పోటీ పడుతున్న ఈ సంస్థ మనుగడ సాగాలంటే పని గంటలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందని, ఒక క్రమశిక్షణ గల సంస్థగా సింగరేణిని రూపుదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎక్కువ మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సంస్థ పట్ల అభిమానంతో, వేరెవరో చెప్పే అవసరం లేకుండానే తమకు ఇచ్చిన పనిని అంకిత



భావంతో పూర్తి చేస్తున్నారని, డ్యూటీ సమయం మొత్తం పని చేస్తున్నారని, అలాంటి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కొందరు విధులకు గైర్హాజరవుతూ, మస్టర్ పడికూడ బయటకు వెళ్లడం, డ్యూటీలో ఉండి కూడా పనిచేయకుండా ఉంటున్నారని, ఇలాంటి వారి వల్ల ఇతరులు కూడా పాడైపోయే అవకాశం ఉందనీ హెచ్చరించారు. పని సంస్కృతిని దెబ్బతీస్తే యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందని.. అవసరమైతే క్రమశిక్షణ లేని ఉద్యోగులను విధుల నుంచి తొలగించడానికి వెనకాడమని తేల్చి చెప్పారు. కార్పోరేట్ లో 32 మంది ఆలస్యంగా సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఆదేశాల మేరకు సింగరేణి సెక్యూరిటీ విభాగం వారు మంగళవారం ఉదయం కొత్తగూడెంలోని సింగరేణి కార్పోరేట్ ఆఫీసులో ఉద్యోగులు విధులకు వచ్చే సమయాన్ని, భోజనానికి వెళ్లే సమయాలను రికార్డు చేశారు. ఆలస్యంగా 32 మంది ఉద్యోగుల ఆలస్యంగా రావడంతో వారి వివరాలను సంబంధిత శాఖలకు పంపించారు. ఆయా విభాగాల అధిపతులు వారిని మందలించారు. ఇకపై నిరంతర ప్రక్రియగా సమయ పాలనను నమోదు చేఇస్తామని సీఎండీ స్పష్టం చేశారు.ఉద్యోగుల పని సంస్కృతిని పరిశీలించేందుకు అన్ని ఏరియాల జీఎంలు కార్యాలయాల్లో, గనుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు.

# స్మార్ట్ సిటీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ అధికారులు హాజరయ్యారు. స్మార్ట్ సిటీ పనులు, శానిటేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, పన్నుల వసూలు, తాగునీటి సరఫరా, పలు అంశాలపై మంత్రి రివ్యూ చేశారు. ఒక్కొక్క శాఖపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొన్నిచోట్ల స్మార్ట్ సిటీ పనులపై అదనపు కలెక్టర్ నేతృత్వంలో




విజిలెన్స్ విచారణ కొనసాగుతున్నదని పేర్కొన్నారు. డంప్ యార్డు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కార మార్గం అన్వేషించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఏండ్ల నాటి నుంచి ఈ సమస్య ఉత్పన్నం అవుతున్నదని దీనికి పరిష్కార మార్గం చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి వివరాలు సేకరిం చాలని సూచించారు. అదేవిధంగా సొంత జాగాలో అనుమతి లేకుండా భవన నిర్మాణాలు చేపట్టిన వివరాలు సేకరించాలని ఆదేశించారు. వీటిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా చేపట్టే నిర్మాణాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. టౌన్ టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలి అని పేర్కొన్నారు. ఏదైనా తప్పు జరిగితే మీరే బాధ్యులు అవుతారని హెచ్చరించారు. కరీంనగర్ కార్పొరేషన్ లో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అన్నారు ప్రజాధనాన్ని వృధా చేయవద్దని ప్రతి పనిని నాణ్యతతో చేపట్టాలని, ప్రజలకు ప్రయోజనం కలిగేలా చూడాలని సూచించారు. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత క్రమ పద్ధతిలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని పేర్కొన్నారు. పనులు పూర్తి చేయని వారికి బిల్లులు చెల్లించే పద్ధతికి స్వస్తి పలకాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పెద్దపెద్ద సంస్థలు, మాల్స్ నిర్వాహకుల నుంచి ఎప్పటికప్పుడు పన్నులు వసూలు చేయాలని తెలిపారు. జనరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులపై అధికారులు రీ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎక్కడైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. మానేరు రివర్ రెంట్ పనులను వేగవంతంగా చేపట్టి సత్వరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. 73 శాతం పనులు కంప్లీట్ అయ్యాయని తెలిపారు. స్మార్ట్ సిటీ లో భాగంగా 22 వైఫై హాట్స్పాట్ కేంద్రాలు ఏర్పాటు చేశారని, ప్రజలు ఉపయోగించుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వన్ టౌన్ ఎదురుగా మాజీ ఎంపీ జువ్వాడి చొక్కా రావు విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రతివారం కార్పొరేషన్ సంబంధించిన ప్రతి విభాగంపై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. దీనివల్ల మున్సిపల్ కార్పొరేషన్ లో పాలనపై జవాబుదారీ తనం పెరుగుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు పనితీరును మరింత మెరుగుపరు చుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు మేమున్నామని భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్వసక్తి మహిళలను కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైన

# ఉరుసు ఉత్సవం

మొదటి పేజీ తరువాయి





భక్తులు మొక్కులు చెల్లించుటలో ప్రధాన ఘట్టమైన గంధ లేపనం ఉత్సవం సోమవారం రాత్రి 11 గంటలకు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మొళ్ళపల్లి గ్రామం తో పాటు పెద్ద బిజిగిరి షరీఫ్ గ్రామం నుండి భక్తిశ్రద్ధలతో, మేళతాళాలతో, అల్లాహ్ కీర్తనలతో ప్రారంభమై మంగళవారం తెల్లవారుజామున దర్గాకు చేరుకోగా దర్గాలోని సమాధులకు సందల్ అలరింపజేసి చాదర్లు సమర్పించారు. మత గురువు మౌలానా యాసీన్ గారు ప్రత్యేక ప్రార్ధనలు చేసినారు.అనంతరం భక్తులు క్యూ లైన్ లో నిలబడి దర్గా దర్శనం చేసుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ ,దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్బీదర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, షాహుస్సేన్ సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్ ఆజమ్, జలీల్,తాజ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

### బడిబాట కార్యక్రమంలో నేటి యువత రేపటి భవిత..
### సంస్కృతక బృందంచే అవగాహన కార్యక్రమం



**ముత్తారం జూన్,18 (ప్రజా జ్యోతి)**
మండలంల కేంద్రంలోని మంగళవారం రోజు ముత్తారం మండలం కాసార్లగడ్డ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచె బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ప్రతి విద్యార్థి తల్లి తండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పార్యపుస్తకాలు యూనిఫామ్స్ ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన మధ్యాహ్నం భోజనం లాంటి అన్ని సౌకర్యములు కలిగిస్తారు కనుక అందరు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోన్నే చదువుకునేలా ప్రతి తల్లి తండ్రి చొరవ తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.మరియు యువత పెడుతూవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలని నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో అనారోగ్యాలతో చాలామంది యువత మరణాలపాలవుతున్నారు తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది అలాగే వడదెబ్బ తగలకుండ తగు జగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి పి ఆర్ ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాకారులు తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు కోంద్ర వెంకన్న గౌడ్ ఇల్లందుల మల్లేష్ గౌడ్ జనగామ రాజనర్సు ఈ దునూరి పద్మ దీకొండ శ్రావణ్ బుర్ర శంకర్ గౌడ్ సలేంద్ర రాజన్న జిన్న రమ కన్నూరి రేణుక కట్కూరి శ్రీవల్లి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ నాయకులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం
### కాంగ్రెస్ నాయకులు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
### హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రాధిక -శ్రీనివాస్



**జమ్మికుంట,మే18( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలంటూ హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు మంగళవారం హుజరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గందె రాధిక -శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్, పత్తి కృష్ణారెడ్డి, తిప్పారపు సంపత్, సామల రాజిరెడ్డి, దేశిని కోటి, తుమ్మేటి సమిరెడ్డి, మమ్మద్ బాబాలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ఆధారాలు లేని నిందలు వేస్తూ, పరుష పదజాలంతో సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్కామ్ ను లైవ్ లో ఆధారాలతో పట్టుకోవడంతో జీర్ణించుకోలేక ఇలాంటి పనులు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ మంత్రి నిష్పక్షపాతంగా పనిచేస్తే రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఫ్లై యాస్ స్కామ్ లో ఇప్పటివరకు ఎందుకు వారు స్పందించలేదని ప్రశ్నిస్తున్నారు..వెంటనే సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, కొలిపాక నిర్మల శ్రీనివాస్,యాదగిరి నాయక్, వనిత కుమార్,కుమారస్వామి, తిరుమల్ రెడ్డి, ముత్యం రాజు, జీవిత నరేష్, స్వప్న భాస్కర్, కిషన్, రమేష్, రమాదేవి, మంజుల కృష్ణ, ఉజ్మా ఇమ్రాన్, సృజన పూర్ణచందర్, రాజకొమురమ్మ, తాళ్ళపెల్లి శ్రీనివాస్, లావణ్య నరసింహారెడ్డి, ఉమాదేవి రమేష్, ఉమా మహేశ్వర్ లు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెలు మృతి

### ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల ఆవేదన

**జమ్మికుంట,జూన్18( ప్రజా జ్యోతి):**
విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతిచెందాయి. ఈ ఘటన జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మూల ప్రభాకర్ కు చెందిన ఒక గేదె, పైడిపల్లి సంపత్ కు చెందిన ఒక గేదె మేత కోసం పొలం వైపునకు వెళ్లాయి..గేదెలు మేత మేస్తున్న సమయంలో తెగిపడిన విద్యుత్ తీగలు తగలడంతో షాక్ గురై అక్కడిక్కడే మృతిచెందాయి... గేదెల యజమానులు మంగళవారం వాటికోసం వెతుకుతుండగా గ్రామ శివారులో తెగిపడిన విద్యుత్ తీగల కింద మృతి చెందిన గేదెలను గుర్తించారు. ఈ గేదెల విలువ సుమారు రూ.1లక్ష 20వేల రూపాయలు ఉంటుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పాడి గేదెలు మృతి చెందటంతో తమ కుటుంబ జీవనా ధారం కోల్పోయామని, విద్యుత్ అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందేలా ఆదుకోవాలని వారు కోరారు.



# ఆలయ నిర్మాణానికి పనులు ప్రారంభం

**సుల్తానాబాద్ జూన్ 18 (ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని శ్రీ సీతారాముల మందిర నిర్మాణంలో భాగంగా మండల పరిషత్ నిధుల నుండి మంగళవారం బోర్వెల్ వేసి మోటర్ బిగించారు ఈ సందర్భంగా ఎంపిటిసి మండల రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో నిర్మిస్తున్న శ్రీ సీతారాముల మందిర నిర్మాణానికి గ్రామ పెద్దల సహాయ సహకారాలు అందించాలని కోరారు అలాగే బోర్వెల్ నిర్మాణానికి సహరించిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జెడ్పిటిసి మినపల స్వరూప ప్రకాష్ రావు ఎంపీపీ బాలాజీ రావు కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు అన్నమనేని కొండలరావు మనోహర్ రావు వర్ధిని సాగర్ రావు రాచకొండ భూమయ్య కాంగ్రెస్ నాయకులు మంగళంపల్లి భానుచందర్రావు ఎలిగేటి సదానందం గాజుల శ్రీకాంత్ కాల్వ ప్రభాకర్ బాల్సాని శ్రీనివాస్ ఎలుగం కనకయ్య సందనేని కొమరయ్య ఎలిగేటి



శ్రీహరి కుడుదల నవీన్ తడి గోపుల నరేష్ తోపాటు బోర్వెల్ యజమాని చింతల రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఏఎస్సై కిషన్ కుటుంబానికి
# భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

ప్రజాజ్యోతి కరీంనగర్ క్రైమ్: కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై కిషన్ ఇటీవల గుండెపోటుతో మరణించాగా మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. మంగళవారం నాడు అడిషనల్ డీసీపీ శాంతిభద్రతలు ఏ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా భద్రత నుండి అందిన ఎక్స్‌గ్రేషియా మొత్తం ఎనిమిది లక్షల రూపాయల చెక్కును మృతుడి భార్య లక్ష్మీ కి అందజేసారు.



# అంగన్వాడీలకు ఆయాలకు 18వేల వేతనం ఇవ్వాలి

### రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు ఆయాలకు 5 లక్షలు చెల్లించాలి
### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య

**ప్రజాజ్యోతి కరీంనగర్ టౌన్:** అంగన్వాడి, ఆయాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈరోజు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ రూరల్ సిడిపిఓ సబితకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్యాలి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కు సంబంధించి 2023లో సెప్టెంబర్ నెలలో జీవో నెంబర్ 10 ని విడుదల చేసిందని ఈ జీవ ప్రకారం అంగన్వాడీ టీచర్లకు 1 లక్ష ఆయాలకు 50 వేలు బెనిఫిట్ ఇవ్వాలని ఆదేశించారని ఈ జీవో కు వ్యతిరేకంగా 24 రోజులపాటు సమ్మె నిర్వహించడం జరిగిందని సమ్మె కాలంలో కాంగ్రెస్ నాయకులు దీక్షల వద్దకు వచ్చి సంఘీభావం తెలిపినారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఈ యొక్క జీవోను జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చారని దీనిని ప్రభుత్వం పునరాలోచించి వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు 10 లక్షలు ఐదు లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతోపాటు ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం టీచర్లకు ఆయాలకు 18వేల వేతనం చెల్లించాలని కోరారు. గతంలో చేసిన 24 రోజుల సమ్మె కాలపు వేతనం కూడా ఇవ్వాలని



పేర్కొన్నారు. ప్రభుత్వ వెబ్సైట్లో అంగన్వాడీ టీచర్లను ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపెడుతున్నారని ఇలా చూపెట్టడం ద్వారా వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ వేతనం పొందుతున్న వీరిని ప్రభుత్వ వెబ్సైట్లో సవరణ చేసి ప్రభుత్వ పథకాల అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 60 సంవత్సరాల లోపు ఉన్న వారిని వాలంటరీ రిటైర్మెంట్ కి అనుమతించాలని, అంగన్వాడి టీచర్ల ఆయాల నియామకలో కారుణ్య నియామకాలు జరపాలని అంగన్వాడీ టీచర్స్ కు మిషన్ భగీరథ సర్వే పనులు అప్పగించవద్దని పై సమస్యలతో పాటు పెండింగ్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు సిడిపిఓ ను కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సమ్మయ్య హెచ్చరించారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలుఏ.రజిత,ప్రధాన కార్యదర్శిడి. రజిత, జిల్లా నాయకురాళ్లువై. పద్మ, బి.కవిత, ఎస్.అంబికా దేవి భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలి

## వేలం వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలి

## ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

**గోదావరిఖని , జూన్ 18 (ప్రజాజ్యోతి)**



రాష్ట్రంలోని నాలుగు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ డిమాండ్ చేశారు.మంగళ వారం ఆర్ జి వన్ ఓసిపి 5 లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ తెలంగాణ లో బొగ్గు బ్లాక్ లను కేంద్ర ప్రభుత్వం వేలం వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని, సింగరేణి కి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం తో పాటు కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని సూచించారు . మంగళవారం ఆర్ జీవన్ ఓసిపి 5 లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో గనులను వేలం వేస్తామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన విధంగా ప్రకటన చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఎన్నికల ముందు సింగరేణి ని ప్రైవేటీకరణ చేయమని, గనులను వేలం వేయమని చెప్పిన మోడీ ప్రభుత్వం, ఎన్నికలు కాగానే తెలంగాణ లో ఉన్న గనులను వేలం వేస్తామని ప్రకటన చేయడం సింగరేణి కార్మికులను, రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని మండి పడ్డారు. సింగరేణి కి చెందిన బొగ్గు గనులను వేలం వేయకుండా కంపెనీకే ఇవ్వాలని 2015 నుండి తమ యూనియన్ పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. సింగరేణి కి చెందిన బొగ్గు గనులను వేలం వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని సింగరేణి కి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణి కి కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాజ్ కుమార్ హెచ్చరించారు.సింగరేణి కార్మికులకు ఏఐటియుసి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పోరాటాలు చేసి సాధిస్తామని ఆయన అన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడిచినా ఇప్పటికీ గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం వల్ల కార్మికుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని పరిష్కరించే విధంగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తున్నామని తెలిపారు. గుర్తింపు పత్రం ఇవ్వాలని యాజమాన్యం ను అడిగితే వారం రోజుల లోపు ఇచ్చేందుకు యాజమాన్యం చర్యలు ప్రారంభించిందని ఆయన తెలిపారు.భవిష్యత్తులో సంస్థ అభివృద్ధి చెందాలంటే, కార్మికుల మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు అవసరమని, పాత గనులు 2035 లో మూతపడుతాయన్నారు. గుర్తింపు పత్రం ఇవ్వనప్పటికి కార్మికుల కు ఇచ్చిన హామీల ప్రకారం గుర్తింపు కార్మిక సంఘం గా ఈ ఐదు నెలల కాలంలో డిపెండెంట్ ల వయసు 35 నుంచి 40 సంవత్సరాల పెంపుకు కృషి చేశామన్నారు.బ్యాంకు లలో ఇంటి ఋణం తీసుకుంటే వడ్డీ పొందేందుకు ఆంక్షలు తొలగించామన్నారు. కార్పొరేట్ శాలరీ ఎక్కౌంట్ ద్వారా దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.కోటి ఎక్స్ గ్రేషియా ను బ్యాంకు ల ద్వారా చెల్లించేందుకు ఒప్పందం చేశామని,రామగుండం లో కార్మికుల కుటుంబాలకు శుద్ధి చేసిన తాగు నీరు అందించేందుకు రూ.20 కోట్లతో రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ లను ఏర్పాటు చేయించామని,మెడికల్ అన్ ఫిట్ ఐన సూపర్వైజర్ స్టాఫ్ కి సూటబుల్ జాబ్ ఇవ్వడం, గుర్తింపు పత్రం రాగానే కార్మికుల సమస్యల పై స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు ఏర్పాటు చేయించి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. సింగరేణి లో పాత యంత్రాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పాల్గొన్న సింగరేణి సిబ్బంది కి ఓ.డి మస్టర్ లు ఇవ్వాలని,సి అండ్ ఎం డి ని కోరగా ఇచ్చేందుకు ఒప్పుకున్నట్లు వెల్లడించారు. యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఈ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు రంగు శ్రీనివాస్, మాదన మహేష్, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, బలుసు రవి, చంద తిరుపతి,సత్యనారాయణ, చీకటి అంజయ్య, భక్తి శ్రీనివాస్, పెద్దెల్లి శంకర్, బండి మల్లేశ్, అంజయ్య, ఏవిఎస్ ప్రకాశ్ పాల్గొన్నారు.

# ఖనిలో టిడిపి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

**గోదావరిఖని , జూన్ 18 (ప్రజాజ్యోతి)**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి లో అభం శుభం తెలియని చిన్నారిపై అత్యాచారం చేసిన కామాంధుడిని



బహిరంగంగా ఉద్యయాలని టిడిపి డిమాండ్ చేసింది .మంగళవారం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు గోదావరిఖనిలో కామాంధుడి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే.నిమ్మకాయలు ఏడుకొండలు సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి జిల్లా పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు, చిటికెల రాజలింగం సింగరేణి కాలరిస్ లేబర్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, పెగడపల్లి రాజనర్సు టిఎన్టియుసి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కోశాధికారి అండ్ ఆఫీస్ ఇంచార్జ్, నరెడ్డి స్వరాజ్యం రాష్ట్ర మహిళా కార్యదర్శి, బరిగల కళావతి రాష్ట్ర మహిళా కార్యదర్శి, చిట్యాల అశ్విని రాష్ట్ర మహిళా కార్యదర్శి, రామగిరి రాజేశ్వరి తెలుగుదేశం పార్టీ టౌన్ సెక్రెటరీ, సుందిళ్ల స్వామి తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు

**ప్రజాపక్షం కరీంనగర్ టౌన్:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బిజెపి కరీంనగర్ పట్టణ నేతలు మంగళవారం డిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిన వారిలో మాసం గణేష్ , శశి, తోట అనిల్ , శ్రీరాములశ్రీకాంత్, కలికోట మోహన్ ,అజయ్ ,దినేష్ ,రాజేందర్ సుమన్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం తమలాంటి బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తినిస్తుందన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి సామాన్య కార్యకర్త నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ రాణించడం సంతోషంగా ఉందని వారు ఈ సందర్భంగా అన్నారు.



# కోతకు గురైన తనుగుల అంకుషావలి చెరువు కట్ట



## • పట్టించుకోని అధికారులు • ఆందోళనలో రైతన్నలు

**జమ్మికుంట, జూన్18( ప్రజా జ్యోతి):** జమ్మికుంట మండలం లోని తనుగుల గ్రామ అంకుశావళి చెరువు కట్ట గత సంవత్సరం కోతకు గురైంది. కట్ట అక్కడక్కడ నెర్రెలు బారింది. గత వర్షాకాలంలో చెరువు పూర్తిగా నిండి కట్ట పైనుండి నీళ్లు రావడంతో కట్ట తెగి చెరువు ఆయకట్టుతో సంబంధం ఉన్న సుమారు 800 ఎకరాల పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని, తనుగుల , గంగ్రపల్లి, శంభునిపల్లి, పాపక్కపల్లి,గోపాలపూర్,వావిలాల గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళన చెందారు.కానీ పరిస్థితి ఇలా ఉంటే సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం వర్షా కాలంలో చెరువులోకి నీరు చేరితే కట్ట తెగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు రైతులు పలుమార్లు విన్నవించుకున్నా చెరువు కట్టకు మరమ్మతులు చేస్తామని చెప్పిన పనులు జరగడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..ఈ వర్షాకాలం లో చెరువు లోకి నీరు చేరితే కట్ట తెగి పొలాలన్ని కోతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చెరువు కట్టకు మరమ్మతులు చేసి కట్ట కోతకు గురికాకుండా చూడాలని ఆయా గ్రామాల రైతులు,ప్రజలు కోరుతున్నారు.



